



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 23 నవంబర్ 2025 పేజీలు 07


ప్రతి పేదవానికి ఇల్లు ఇవ్వడమే
# ప్రభుత్వ లక్ష్యం

- పేద గిరిజనులకు ప్రభుత్వం అండగా - పీఎం జన్మన్ ద్వారా ప్రతి పేద గిరిజనులకి ఇండ్లు అందించడమే లక్ష్యం - అదిలాబాద్ ఎంపీ గొడం నగేష్





**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని పివిటిజి లబ్ధిదారులకు పీఎం జన్మన్ కింద నిర్వహించిన ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పీఎం జన్మన్ ద్వారా ప్రతి పేద గిరిజనులకి ఇండ్లు అందించడమే లక్ష్యమన్నారు. ప్రస్తుత విడతలో ఇండ్లు రాని వారికి కూడా భవిష్యత్తులో అందించడం జరుగుతుందన్నారు. పివిటిజిల అభివృద్ధి కోసం వారి వారి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే మల్టీపర్పస్ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు వీటిలో అంగన్వాడి, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ లాంటి సేవలన్నీ ఒకే చోట లభిస్తున్నాయన్నారు.

మిగితా.. 2లో

రోడ్డు ప్రమాదాలను
# నివారిస్తాం

... అందరి సహకారంతో సురక్షిత ప్రయాణం అందించడానికి సిద్ధం ... సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
రోడ్డు ప్రమాద రహిత ప్రాంతం లక్ష్యంగా పోలీస్ శాఖ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు



చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ వేంపల్లి – ముల్కల బ్రిడ్జ్, గుడిపేట వద్ద ఉన్న బ్రిడ్జ్, ఇతర ప్రాంతాలలో ఆర్&బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో,

( మిగితా... 2లో )

యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా
# మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో



మిల్లర్లు సీఎంఆర్ సరఫరా
# వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరాను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజార్షి షా మిల్లర్లను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే ప్రభుత్వం విధించిన గడువులు ముగుస్తున్న నేపథ్యంలో మిల్లర్లు సన్నబియ్యం మిల్లింగ్, సి.ఎం.ఆర్ సరఫరా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమయానికి సి.ఎం.ఆర్ సరఫరా చేయని మిల్లర్లపై చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్, డిసెంబర్ నెలాఖరు లోపు వందశాతం సి.ఎం.ఆర్ సరఫరా పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతి వారం సరఫరా పురోగతిపై యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, సన్నబియ్యం పూర్తిగా మిల్లింగ్ చేసి సమయానికి సివిల్ సప్లై గోదాములకు అందజేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా పౌర సరఫరాల అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి నందిని, సంస్థ జిల్లా మేనేజర్ సుధారాణి, అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



అధికారుల అలసత్వం..

- పట్టించుకోని మార్కెట్ కమిటీ నాయకులు

# ఇంకా ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**కడెం,నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్:**
రైతులు పండించిన ధాన్యం మధ్య దళారులకు అమ్మి నష్టపోవద్దని, వారికి ప్రభుత్వం మద్దతు ధరను కల్పించేందుకు రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వివక్ష చూపుతున్నారని, మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

(మిగితా.. 2లో )

# వడూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్

- 40 బైకులు, రెండు ఆటోలు, రెండు టాటా ఏస్, ఒక మ్యాక్స్ స్వాధీనం - 8 బాటిల్ల దేశి దారు స్వాధీనం - సైబర్ క్రైమ్, డైల్ హండ్రెడ్, షీ టీమ్స్, గంజాయి, గుడుంబా వాటిపై అవగాహన. - ఉదయం 5 గంటల నుండి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ - అదనపు ఎస్పీ ఆపరేషన్స్ బి సురేందర్ రావు.



నేరాల అదుపునకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు తెలియజేశారు. ప్రజల భద్రత, రక్షణ జిల్లా పోలీసుల బాధ్యతగా అభివర్ణించారు. భీంపూర్ మండలంలోని వడూర్ గ్రామంలో ఉదయం 5 గంటల నుండి జిల్లా పోలీసులతో

( మిగితా. 2లో )

# ప్రతి పేదవానికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

**- పేద గిరిజనులకు ప్రభుత్వం అండగా - పీఎం జన్మన్ ద్వారా ప్రతి పేద గిరిజనులకి ఇండ్లు అందించడమే లక్ష్యం - అదిలాబాద్ ఎంపీ గొడం నగేష్**

**మొదటి పేజీ తరువాయి...**





పేద గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లాలో 2169 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో అత్యధికంగా ఆసిఫాబాద్, తిర్యానీ మండలాల్లో మంజూరైనట్లు వివరించారు. ఇండ్ల నిర్మాణాలలో ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వాలు అందిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 543 ప్రతిపాదనలు పంపించామని 449 మంజూరయ్యాయని మిగతావి కూడా మంజూరు చేయించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలలో దళారులను నమ్మి మోసపోకూడదని ఎవరికి వారుగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. అప్పుడే వాటి నాణ్యత ప్రమాణాలు బాగుంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పిడి ప్రకాష్, డిఈ వేణుగోపాల్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

## వడూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్

**- 40 బైకులు, రెండు ఆటోలు, రెండు టాటా ఏస్, ఒక మ్యాక్స్ స్వాధీనం.**
**- 8 బాటిల్ల దేశి దారు స్వాధీనం - సైబర్ క్రైమ్, డైల్ హండ్రెడ్, షీ టీమ్స్, గంజాయి, గుడుంబా వాటిపై అవగాహన - ఉదయం 5 గంటల నుండి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ - అదనపు ఎస్పీ ఆపరేషన్స్ బి సురేందర్ రావు.**

**మొదటి పేజీ తరువాయి...**

కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రజల రక్షణ భద్రతా చర్యల్లో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు



పాల్పడకూడదని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎట్టి పరిస్థితులను మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటికి దూరంగా ఉండాలని గాంజాయి, గుడుంబా, లాంటివి జీవన విధానానికి ప్రాణహానిని కలగజేస్తాయని తెలిపారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ నందు సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 40 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను,రెండు టాటా ఏస్, ఒక మ్యాక్స్ తాత్కాలికంగా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో ఎనిమిది బాటిల్ల దేశి దారు లభ్యమైందని, వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోయిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా జైనథ్ సిఐ జి శ్రావణ్, భీంపూర్ ఎస్ఐ విక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

**సిరికొండ, నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎంపీడీవో మహ్మద్ రయాస్ ఉల్లా సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మహిళా రిజర్వేషన్ అమలు నేపథ్యంలో ప్రతి వార్డుకు సంబంధించిన వివరాలను సమావేశంలో వెల్లడించారు. అనంతరం మిగిలిన వార్డుల కోసం లాటరీ డ్రా చేపట్టి రిజర్వేషన్ జాబితాను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్, వివిధ పార్టీ నాయకులు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.



### యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా

## మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో యువతా మేలుకో ఫౌండర్ చాట్లపల్లి పురుషోత్తంతో కలిసి యాంటీ డ్రగ్స్ క్యాంపెన్ కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "యువతా మేలుకో" యాంటీ డ్రగ్స్ క్యాంపెన్ లో భాగంగా మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు విక్రయించే వారి వివరాలు తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలను కట్టడి చేయాలని, యువత ప్రవర్తనను తల్లిదండ్రులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రోజు పిల్లలతో సమయం గడపాలని, ఏదైనా మార్పు వస్తే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందరం కలిసికట్టుగా మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు.

## కలెక్టర్ రాజర్షిషాకు సన్మానం

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్:** ఆదిలాబాద్ జల సంరక్షణలో ఆదర్శంగా నిలిచి ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటూ జిల్లాకు గౌరవం తీసుకురావడం పట్ల సుగుణక్క హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు అమలు చేయాలని, జల సంరక్షణలో జిల్లా దేశానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్,మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,సంతోష్ జాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసిన వెంకట్ రెడ్డి, మావల మండల మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, ఎన్ఎస్‌యూఐ. మండల అధ్యక్షుడు గౌతం, అలీమ్, కుదురుపాక సురేష్,వసీం, దత్తు, సముల ఖాన్, అప్సర్ ఖాన్ పాహిమ్ ఖాన్, అప్సర్ ఖాన్, రహిమాన్ ఖాన్, ఫెరోజ్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలను నివారిస్తాం

**... అందరి సహకారంతో సురక్షిత ప్రయాణం అందించడానికి సిద్ధం ... సీపీ అంబర్ కిషోర్ ఝా**

**మొదటి పేజీ తరువాయి...**

హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి పర్యటించి గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన 'బ్లాక్ స్పాట్' లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు. బ్లాక్ స్పాట్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్టిక్స్, వేగనియంత్రణ సూచికలు, రాంగ్ రూట్లో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమీషనరేట్ పరిధిలో తరుచూ ప్రమాదాలు జరిగే గుర్తించి రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయముతో ప్రమాదాలకు గల కారణాలు గుర్తించి వాటికీ నివారణ మార్గాలు చేస్తూ రోడ్ ప్రమాదాల సంఖ్య తగ్గించడం జరుగుతుందని, అతివేగంతో బాధ్యతరహిత్య ప్రయాణాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల వలన ఎక్కువగా కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయని, ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, చలికాలంలో మంచు వల్ల రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణమని దానికి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకొని నెమ్మదిగా ప్రయాణించాలని కోరారు. ప్రధాన రహదారి పై నిరంతర పెట్రోలింగ్ చేస్తూ రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అలసత్వం.. ఇంకా ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**- పట్టించుకోని మార్కెట్ కమిటీ నాయకులు**

**మొదటి పేజీ తరువాయి...**

మండలంలోని లింగాపూర్, ఎలగడప తదితర గ్రామాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలో మాత్రం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో గ్రామ రైతులు అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారనే నమ్మకంతోనే ధాన్యాన్ని తీసుకొచ్చి పది రోజులకు పైనే అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, ఎవరూ అధైర్యపడొద్దని ఓ వైపు అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నప్పటికీ తమకు మాత్రం భరోసా లేకుండా పోయిందంటున్నారు పలువురు రైతులు. వరి కోతలు కోసి, ధాన్యాన్ని కేంద్రాల వద్దకు తీసుకు వచ్చామని , వర్షాలు పడితే ధాన్యం తడిసి ముద్దయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



### ధాన్యం తెచ్చి పది రోజులయ్యింది

**- కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి**

**- యువ రైతు వెంకటేష్ గౌడ్, మాసాయిపేట.**

గ్రామంలో ధాన్యపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అందుకే తాను కొనుగోలు కేంద్రానికి పది రోజుల క్రితమే ధాన్యాన్ని తీసుకొచ్చాను. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాను. కేంద్రం వద్ద పోసిన వడ్లకు ఎలాంటి భద్రత లేదు. పందుల, కోతుల బెడద ఉంది. రోజంతా ధాన్యం రాశుల కాపలా ఉంటున్నాం. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షం పడి ధాన్యం తడిస్తుందో ఏమో అని ఆందోళనకు గురవుతున్నాం.

## రిజర్వేషన్లు ఖరారు

**కాసిపేట, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండల సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయతీలు ఉండగా... అందులో ఎస్టి - 17, ఎస్సీ - 1, అన్ రిజర్వుడు -4 స్థానాలుగా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. బుగ్గగూడ, చిన్న ధర్మారం, గట్రాపల్లి,లంబడి తండా (డి ),మద్దిమాడ, మామిడిగూడ, ముత్యంపల్లి, సోముగూడెం(కె )ఎస్టి (మహిళ), దేవాపూర్, ధర్మారావుపేట, కాసిపేట, లంబడితండ (కె), మల్కపల్లి, రొట్టెపల్లి, సోనాపూర్, తాటిగూడ, వెంకటాపూర్ ఎస్టీ (జనరల్), పెద్దనపల్లి ఎస్సీ (జనరల్), కోమటి చేను, కొండాపూర్ జనరల్ (మహిళ), కోనూరు, పల్లంగూడ జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.



# పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

## - అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు రూ లక్ష చెక్కు అందజేత - ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి త్వరగా వచ్చేలా చర్యలకు ఆదేశాలు - జూన్‌లో అనారోగ్యంతో మరణించిన ఇచ్చోడా హెడ్ కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు - ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పోలీసు సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు, జూన్



మాసం నందు ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు అనారోగ్యంతో పరమపదించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులైన భార్య ఎం అనసూయ, కుమారుడు ఎం చందు లను పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి, వారి బాగోగులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా కార్పస్ ఫండ్‌లో వచ్చిన లక్ష రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటే సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. మిగిలిన ప్రభుత్వ ద్వారా వచ్చే లబ్ధి త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వచ్చిన డబ్బును అక్రమశిక్షణతో వాడుకోవాలని సూచిస్తూ ఎలాంటి పరిస్థితుల్లో నైనా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, పోలీసు కార్యాలయం సూపర్డెంట్ సులోచన,సిబ్బంది దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# హాఠాత్ మరణంతో అనాధలైన కుటుంబం

**శ్రీరాంపూర్, నవంబర్ 22, సూర్యా మేజర్ న్యూస్:**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ డివిజన్ కు చెందిన కృష్ణా



రాజన్న( ఫైల్‌ఫోటో )

కాలనీ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు కాల్వ రాజన్న హఠాన్ మరణం చాలా బాధాకరం. కృష్ణా కాలనీ ఆటో యూనియన్‌కి తీరని లోటు. రాజన్న ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తూ. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుని కోరుకుంటున్నాం. అని కృష్ణ కాలనీ ఆటో యూనియన్ సభ్యులు తెలిపారు. కాలువ రాజన్న మరణంతో ఆయన కుటుంబం అనాధలు అయినందుకు ప్రభుత్వం ఆదుకొని ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే సహాయాన్ని అతని కుటుంబానికి అందించాలని కృష్ణ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షులు రాగిడి రాజు, కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. కృష్ణ కాలనీ ఆటో యూనియన్ కాల్వ రాజన్న కొత్త రోడ్ గణేష్ నగర్ నివాసం ఉంటున్నారు. అతనికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. అనాధలైన కాల్వ రాజన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కృష్ణ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షులు రావిడి రాజు ప్రభుత్వాన్ని కోరారు.

# భీమన్న గుట్టను కాపాడాలని హైదరాబాద్ షామీర్పేట్‌లో ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతి పత్రం అందజేసిన నిర్మల్ జిల్లా ముదిరాజ్ కోర్ కమిటీ నాయకులు

**నిర్మల్ ప్రతినిధి నవంబర్22,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో అన్యాక్రాంతమవుతున్న భీమన్న గుట్టను కాపాడాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు ముదిరాజ్ జిల్లా కోర్ కమిటీ నాయకులు వినతిపత్రం అందజేసారు. ఎంపీ ఈటల రాజేందర్‌ని షామీర్పేట్ క్యాంపు కార్యాలయంలో కలిసి ఎన్నో ఏళ్లుగా భీమన్న గుట్టపై పండ్ల చెట్ల పెంపకం చేస్తూ జీవనోపాధి గడుపుతున్నామని, భీమన్న గుట్ట వద్ద ముదిరాజుల ఆరాధ్య దైవం అయిన ముదిరాజులు కొలిచే భీమన్న దేవుడి గుడి ఉన్నదని, ముదిరాజుల సెంటిమెంట్ కు సంబంధించిన విషయం కాబట్టి భీమన్న గుట్ట ఆక్రమణకు గురవుతోందని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని



ముదిరాజ్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు వాపోయారు. ఈ విషయమై ఈటెల రాజేందర్ స్పందిస్తూ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఈటెల రాజేందర్ కి వినతి పత్రాన్నీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాటకారి సాయన్న ముదిరాజ్ , శైలేంద్ర శివయ్య ముదిరాజ్ నిర్మల్ జిల్లా నాయకులు పాతర్ల హరీష్ ముదిరాజ్,సారంగాపూర్ మండల నాయకులు,దోడ నరసయ్య ముదిరాజ్, దినేష్ ముదిరాజ్,సైదు నారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### విద్యార్థి బిఈడి కాలేజీలో

# పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం విద్యార్థి బిఈడి కళాశాలలో అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా




ఆదిలాబాద్ జిల్లా డి ఎస్పీ జీవన్ రెడ్డి రావడం జరిగింది. డిఎస్పీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరినీపైన ఉందని ప్రతి ఒక్కరు మొక్కలని నాటి చెట్లను పెంచాలని సూచించారు కళాశాల కరెస్పాండంట్ ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్. నరేందర్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్

# జిల్లా అధ్యక్షుడిగా తహశీల్దార్ సతీష్

**మందమర్రి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర తహసిల్దార్ అసోసియేషన్ (టిజిటిఎ) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా మందమర్రి మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అభినందన సభలో జిల్లా స్థాయి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ను తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ జిల్లా స్థాయిలో బాధ్యతలు చేపట్టిన ఆయన ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలుగుతారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహశీల్దార్ సంతోష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు బ్లాక్ బోర్డ్ అందజేత

**బోథ్: నవంబర్ 22.సూర్య మేజర్ న్యూస్:**

సోనాలా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోనాలకు కు చెందిన హెూప్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శనివారం పాఠశాల సిబ్బందికి బ్లాక్ బోర్డును విరాళంగా అందించారు. ఈ సందర్భంగా యూత్



అధ్యక్షుడు ముబీన్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ యూత్ తరపున సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు తమ యూత్ తరఫున అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ ముబీన్,జనరల్ సెక్రటరీ మతీన్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ ఇర్ఫాన్,ట్రెసరర్ గుఫ్రాన్,యూత్ సభ్యులు ,ఇమ్రాన్,అజార్,జమీర్ ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు సచ్చిన్ టీచర్స్ అన్వర్ అలీ,మధుసూదన్,రమేష్ చందర్, శ్రీనివాస్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దుమ్ము ధూళితో

## కుందారం గ్రామస్తుల నానాతిప్పలు

**జైపూర్ నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలంలోని కుందారం-శివారం ప్రధాన రహదారిలో దుమ్ము ధూళి కారణంగా నానా తిప్పలు పడుతూ నరకం చూస్తున్నామని కుందారం గ్రామస్తులు తెలిపారు. వేలాల నుండి వచ్చే ఇసుక లారీలను, గ్రీన్ ఫీల్డ్ హైవే మెగా కంపెనీ వాహనాలను శనివారం స్థానిక గ్రామస్తులు రోడ్డుపై నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రెండు నెలల క్రితం రోడ్డు భవనాల శాఖ వారు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టినారని తెలిపారు. రెండు కిలోమీటర్ల మేర రోడ్డుపై తారును తొలగించి,వెట్‌మిక్స్‌తో నిర్మాణం చేపట్టి రహదారి పనులను సగంలో నిలిపి వేశారన్నారు. రహదారి పనులు చేపట్టకపోవడంతో వెట్ మిక్స్ పైనే రాక పోకలు సాగిస్తున్నారన్నారు. దీనితో వాహనదారులు, పంట పొలాల రైతులు, రోడ్డు పరిసర ప్రాంత నివాసులకు దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. వెట్‌మిక్స్ కూడా తడపక పోవడంతో ఏదైన వాహనం వెళితే దుమ్ము వెనుక ద్విచక్ర వాహనదారుల కళ్ళలో దుమ్ముపడి ఎదురుగా వస్తు న్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పక్కన పంటలకు సైతం దుమ్ము కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రోడ్డు పరిసర ప్రాంతంలోని ఇళ్లలోకి దుమ్ము చొరబడి శ్వాస కోస వ్యాధులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే మెగా కంపెనీ వారు రోడ్డును తడుపుతామని మాట ఇవ్వడంతో రోడ్డుపై నుండి అడ్డుతప్పుకున్నారు. ఆర్ అండ్ బి అధికారులు త్వరగా రహదారి పనులు పూర్తి చేయలని కోరారు.



# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అప్పుడే కుటుంబం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం సాయంత్రం జన్నారం మండలం పొనకల్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలను డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలపాటు అధికారం లో ఉన్న ప్రభుత్వం చేయలేని అభివృద్ధి కేవలం రెండు సంవత్సరాల్లోనే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని, చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇతర పార్టీల నాయకులు ప్రభుత్వంపై వాస్తవం లేని ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వారి మాటలను పట్టించుకునే ప్రసక్తే లేదని అన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డీ లేని రుణాలు సైతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడని, మహిళలు దీంతో ఇబ్బందులకు దూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. కోటి మంది డ్వాక్రా మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడానికి సీఎం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఆ దిశగా సారించడం జరుగుతుందని, ఏ ఒక్క మహిళ సైతం కంగారు పడవలసిన అవసరం లేదన్నారు. ముందుగా మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి అడిషనల్ పీడీ అంజయ్య, ఐకెపి ఏపీఎం లలిత కుమారి, కాంగ్రెస్ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, ముత్యం సతీష్, దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, దుమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ తుమ్ మరమ్మత్తు పనులు



**కడెం, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ ఐదవ నెంబర్ తుమ్ పూర్తిగా మూసుకోక ప్రాజెక్టు నీరు వృధాగా పోతున్నాయి. ప్రాజెక్ట్ అధికారులు జెసిబి, సిబ్బంది సహాయంతో గత 4 రోజులుగా వృధాగా పోతున్న నీటిని నిలిపి వేసేందుకు అధికారులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆధునిక టెక్నాలజీతో పనులు ముమ్మరం చేసి తూమ్ పూర్తిగా మూసివేయాలని ఆయకట్ట రైతులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు ఆయకట్టు ప్రధాన కాలువ లెఫ్ట్ కెనాల్ ఐదవ నెంబర్ తుమ్ గేట్ల కిందికి ఇటీవల వరదలకు వచ్చిన చెట్ల కొమ్మలు వచ్చి చేరడంతో కాలువ తుమ్ పూర్తిగా మూసివేసేందుకు వీలుకాక పోవడంతో ఆయకట్టు ప్రధాన కాలువకు దాదాపు 100 క్యూసెక్కుల పైన సాగునీరు వృధాగా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు గత 4 రోజులుగా తుమ్ మూసేందుకు జెసిబి, గడ్డి తదితర వాటితో కాల్వకు నీటిని నిలిపి వేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అధికారులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి వెంటనే తూమ్ పూర్తిగా మూసివేయాలని నీటిని వృధాగా పోకుండా అరికట్టాలని ఆయక రైతుల కోరుతున్నారు. శనివారం తుమ్ మరమ్మత్తుల పనులను ఈఈ ప్రవీణ్ సందర్శించి పరిశీలించారు. త్వరితగతిన తుమ్ లీకేజీలను పూర్తి చేస్తామన్నారు.

### నేషనల్ మెరిట్ స్కాలర్షిప్‌కు

## ఎంపికైన రాఘవేంద్ర కళాశాల విద్యార్థులు

**జన్నారం, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :** నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు జన్నారం రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. 2024 – 25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ లో మంచి ర్యాంకులతో ఉత్తీర్ణత సాధించిన రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు జాతీయస్థాయి విద్యలో ప్రతిభ కనబరిచి ఆరుగురు విద్యార్థిని విద్యార్థులు స్కాలర్షిప్కు ఎంపిక కావడం పట్ల రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ ఎంపికైన వారిలో తమన్నా నాజ్ (ఎంపీసీ–11 ), సుజన్య (ఎంపీసీ–11), నేహా తమన్నా (బైపిసి – 11), రంగు స్పందన (బైపిసి– 11), సుహానా మహెక్(బైపిసి–11), అదీబా ఖానం (బైపీసీ–11), ప్రమోద్ (ఎంపీసీ – 11) ఉన్నారు. ఎపికైన విద్యార్థినీ విద్యార్థులను రాఘవేంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్ , డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ ఎదులపురం లక్ష్మణ్, అధ్యాపక బృందం అభినందించారు.

### బోథ్ లో ఘనంగా

## వందేమాతరం గేయం వేడుకలు

**బోథ్, నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శనివారం బోథ్



మండల కేంద్రంలో వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలాలలో, గ్రామాలలో వందేమాతర గీతాన్ని ఆలపించి భారతదేశ పౌరులకు దేశభక్తి వైపు మళ్లించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగిందనీ అన్నారు. 1887 సంవత్సరంలో బంకింగ్ చంద్ర చటర్జీ ఈ గేయాన్ని రచించడం జరిగిందని, దీనిని మొట్టమొదటిసారిగా రవీంద్రనాథ్ ఠాగూర్ కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో పాడడం జరిగిందని తెలిపారు. వందేమాతర గీతం ఆనాటి స్వతంత్ర సమరయోధులకు బూస్ట్‌గా పనిచేసిందని అని ఈ దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు ఈ గేయాన్ని కంఠస్థం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల అధ్యక్షులు బోరే రవీందర్, మండల కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు, అభిమానులు, హిందు వాహిని సభ్యులు, బజరంగ్ దళ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన జాన్సన్ నాయక్

**జన్నారం, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :** ఇటీవల హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన రామటెంకి సిద్ధార్థ కుటుంబాన్ని శనివారం ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భుక్య జాన్సన్ నాయక్ సందర్శించాడు. జరిగిన ప్రమాదం గురించి ఆ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 15 రోజుల క్రితం సిద్ధార్థ తండ్రి రామటెంకి శంకర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. తండ్రి శంకర్ కు ఆస్పత్రిలో సేవలు



చేస్తున్న కుమారుడు సిద్ధార్థ ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం ఆ కుటుంబాన్ని కలచివేసింది. ఆ వివరాలను సైతం జాన్సన్ నాయక్ అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో చేతికొచ్చిన కుమారుడు సిద్ధార్థ మృతిచెందడం తండ్రి ఆసుపత్రి పాలు కావడం బాధాకరమని జాన్సన్ నాయక్ అన్నారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి సుల్వ జనార్ధన్, ఫజల్ అలీ ఖాన్, సాయిని ప్రసాద్ నేత, బీఆర్ఎస్ జిల్లా మండల నాయకులు సిటిమాల భరత్ కుమార్, బనావత్ రాములు నాయక్, జాజాల శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### బెల్లంపల్లి లారీ వెల్ఫేర్ అసోసియేషన్

## నూతన కార్యవర్గం ఎన్నిక

### - అధ్యక్షునిగా షేక్ సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కొంటూ రాజ్ కుమార్.

**బెల్లంపల్లి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి డివిజన్ లైన్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు శనివారం జరిగాయి. పట్టణంలోని కాల్ టెక్స్ లో ఏర్పాటు చేసిన లారీ ఓనర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.



కమిటీ హానరేబుల్ చైర్మన్ గా ఠాకూర్ ఉదయ్ సింగ్, అధ్యక్షునిగా షేక్ సిరాదుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కొంటూ రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా ఎస్.కె ఫిరోజ్, కోశాధికారిగా ఎస్.కె అనీఫ్ మహమ్మద్ లు ఎన్నికయ్యారు. లైన్ లారీ ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు లైన్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ పోరాడుతుందని నూతన కమిటీ తెలిపింది. బెల్లంపల్లి డివిజన్ లో లైన్ లారీలకు, బొగ్గు, టింబర్ లోడ్లు అలాట్ చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయించి నట్లు తెలిపారు.

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్


## కారుకూరి రామ్ చందర్ జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి మాజీ జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామ్ చందర్ జన్మదిన వేడుకలు బెల్లంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ మహిళలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచందర్ ఆయురారోగ్యాలతో జీవించాలని రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం గోపాల్, ముత్తే భూమయ్య, దూడం మహేష్, వంగ రామన్న, ఔరగాని మొండి, దాసరి దామోదర్ గౌడ్, చిలుముల శ్రీనివాస్, మోకనపల్లి బాలకృష్ణ, తొంగల రవి, జైన శ్రీనివాస్, సంకూరి శంకర్, భానుచందర్, సందేల మల్లేష్, దాకూరి సురేష్, సల్ల సంతోష్, యువజన ఉపాధ్యక్షుడు పోచంపల్లి హరీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత సేనాధిపతి ఝల్కారీ బాయి కి ఘన నివాళి

**వాంకిడి నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్ :** భారత తొలి స్వాతంత్ర్య సంగ్రామంలో ఝాన్సీ రాణికి ప్రతిరూపంగా పోరాడిన దళిత వీరవనిత ఝల్కారీ బాయి 195వ జయంతిని శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విగ్రహ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. 1857–58 సిపాయి తిరుగుబాటులో గెరిల్లా యుద్ధం ద్వారా కీలకపాత్ర పోషించిన ఝల్కారీ బాయి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో ఝల్కారీ బాయి పేరు సువర్ణాక్షరాలతో నిలుస్తుందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. దళిత బహుజన పుత్రికగా ఆమెలోని యోధస్ఫూర్తి దేశ వ్యాప్తంగా స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరం అనంతరం బహుజనుల అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉప్రే రోషన్, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజి దుర్గే, కోశాధికారి నాగసేన్ ఉప్రే, నాయకులు రమేష్ డోంగ్రే, భీమ్రావు చునార్కర్, సిద్ధార్థ యువజన సంఘం నాయకులు దుర్గం మనోజ్, కమలాకర్, నూతన్, మాలిసంఘం నాయకులు శంకర్, పెంటు తదితరులు పాల్గొన్నారు.



### కౌటాల బస్టాండ్‌లో పూలే విగ్రహం వద్ద

## చెత్త తొలగించాలని ఎంపీడీవో కు

### యువ నాయకుల వినతిపత్రం

**కౌటాల 22 నవంబర్ సూర్య మేజర్ న్యూస్** బస్టాండ్ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద చెత్తాచెదారాన్ని తక్షణమే తొలగించాలంటూ మాలి సంక్షేమ సంఘం యువ నాయకులు మండల ఎంపీడీవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ నెల 28న మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి ఉండడంతో, ఆ ప్రదేశం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆ రోజు విగ్రహం పరిసరాల్లో ఎలాంటి చిరు వ్యాపారులు దుకాణాలు పెట్టకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సామాజిక సంస్కరణలకు ప్రతీకగా భావించే జ్యోతిబా పూలే విగ్రహం ఉన్న ప్రదేశం పరిశుభ్రంగా, గౌరవప్రదంగా ఉండేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్,పాండు యువ నాయకులు కోరారు.



# ఆదివాసులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

## - ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసులను అన్ని విధాలుగా అభివృద్ధి అయ్యేలా కృషి చేస్తామని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. తిర్యాణి మండలంలోని సుంగపూర్ గ్రామపంచాయతీలో పివిటిజి లబ్ధిదారులకు పీఎం జన్మన్ కింద నిర్వహించిన ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుంగపూర్ లో కోలం గిరిజనుల ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం తిర్యాణి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేముల మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై లబ్ధిదారులకు ఇంటి మంజూరు నిర్మాణం హక్కు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పీఎం జన్మన్ ద్వారా ప్రతి పేద గిరిజనులకి ఇండ్లు అందించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇండ్లు రాని వారికి కూడా భవిష్యత్తులో అందించడం జరుగుతుందన్నారు. పివిటిజిల అభివృద్ధి కోసం వారి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే మల్టీపర్పస్ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు. వీటిలో అంగన్వాడి, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ లాంటి సేవలన్నీ ఒకే చోట లభిస్తున్నాయన్నారు. పేద గిరిజనులకు ప్రభుత్వం



అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మండలంలో 702 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో అత్యధికంగా తిర్యాణి మండలాల్లో మంజూరైనట్లు వివరించారు. ఇండ్ల నిర్మాణాలలో ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వాలు అందించాలని సూచించారు. మిగతావి కూడా మంజూరు చేయించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలలో దళారులను నమ్మి మోసపోకూడదని గుత్తే దారులకు ఇండ్లు నిర్మించడానికి ఇచ్చినప్పుడు పర్యవేక్షణ కూడా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డేవిడ్ జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీ డీ ప్రకాశ్, డిఈ వేణుగోపాల్, తాహసిల్దార్ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, బీజేపీ పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నక విజయ్, బీజేపీ మండల అధ్యక్షుడు సారా రమేశ్ గౌడ్, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీశ్, మాజీ ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీలు చంద్రశేఖర్, కమల, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మడవి గుణవంతురావ్, బీజేపీ పార్టీ నాయకులు, సొల్లు లక్ష్మి, పులి వెంకటేశ్, గాయంగి తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన ఎస్పీగా నితిక పంత్ బాధ్యతల స్వీకరణ

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**



కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీ నితిక పంత్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, అనంతరం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీకి జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు అందజేశారు. గతంలో సంగారెడ్డి ఏఎస్పీగా,మేడ్చల్ డి.సి.పిగా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా, ఆదిలాబాద్ బెటాలియన్ కమాండెంట్‌గా విధులు నిర్వహించిన నితికా పంత్ ప్రస్తుతం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి,వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించడం పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. నిషేధిత మత్తు పదార్థాలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. బాలికలు మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని వ్యక్తిగత, మతపరమైన దూషణలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు దెబ్బతినేలా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని నితికా పంత్ వెల్లడించారు.

### ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా

## అనాధ వృద్ధులకు చేయూత

**చింతలమానేపల్లి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని డబ్బా గ్రామంలో శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని అనాధ వృద్ధులకు దుప్పట్లు, రగ్గులు, షెటర్లు నిత్యవసర వస్తువులను అందజేశారు. డబ్బా గ్రామానికి చెందిన ఆదివాసీ వృద్ధులు బుర్స కన్నయ్య తారబాయ్ అనే అనాధ వృద్ధులకు దుప్పట్లు, రగ్గులు, షెటర్లు, 30 కిలోల బియ్యం, నూనె, కూరగాయలతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. డబ్బా గ్రామానికి చెందిన జగదాంబ అనే ఓ వృద్ధురాలికి సెటర్ బ్లాంకెట్ రగ్గు అందించి మానవత్వం చాటుకున్నారు. చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన బురుస కన్నయ్య తారబాయ్ వృద్ధ దంపతులు ఒంటరిగా జీవిస్తున్నారు. కన్నవారు లేక తిందామంటే తిండి పెట్టేవారు లేక ఆకలితో అలమటిస్తూ చలిలో వణుకుతూ ఈ వృద్ధ దంపతులు అనాధ జీవితాన్ని గడుపుతు నానా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీలో పనుల నిమిత్తం వెళ్ళిన పంచాయతీ కార్మికులు ఫోన్ ద్వారా యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ కి సమాచారం అందించారు. దీంతో విషయం తెలుసుకున్న యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ యూత్ సభ్యులు, గ్రామస్థులతో కలిసి అనాధ జీవితాన్ని గడుపుతున్న వృద్ధులకు 30 కిలోల బియ్యం నూనె కూరగాయలతో పాటు నిత్యవసర సరుకులు దుప్పట్లు రగ్గులు షెటర్లు అందించి మానవత్వం చాటుకున్నారు. శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇలాంటి విషయాలు తమకు సమాచారం అందించాలని నియోజకవర్గంలో ఏ ప్రాంతమైనా తమకు తోచిన సహాయాన్ని అందించి, సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం యువ నాయకులు సెండ ముక్తేశ్వర్, మొర్లే పాండురంగ్, నీకోడే సంతోష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, యాదవ్, కారొబరి రవీంద్రనాథ్, యువకులు డోంగ్రి సంతోష్, జుమిడి సాగర్, బొగ్గుల సంతోష్, కావుడే సాయి కిరణ్, గొలేటి నాగేష్, కిష్టయ్య, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో మాదిగ హక్కుల దండోరా సాధారణ సమావేశం

**బెల్లంపల్లి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

మాదిగ హక్కుల దండోరా సాధారణ సమావేశం శనివారం పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మాదిగ హక్కుల దండోరా నియోజకవర్గం అధ్యక్షుడు కల్లేపల్లి నవీన్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా (ఎం డి హెచ్ ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేడ్ స్కూల్ ను అధికారులు సర్వే చేసిన కన్నాల ఏరియాలో లేదా ఎడ్యుకేషన్ హబ్ గా పిలవబడే గురుజాల ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది ఎమ్మెల్యే అనుచరులమని చెప్పుకుంటూ ఈ ఇంటిగ్రేడ్ స్కూలు శాంతిగా ని ఏరియాకు మార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతుందని, వారి స్వలాభం కోసం అక్కడున్న వారి భూముల విలువ పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. సింగరేణి యాజమాన్యం కొంతకాలంగా ఈ ఏరియా ను ఓపెన్ కాస్ట్ చేయడానికి ఆ ప్రాంత ప్రజల నుండి అభిప్రాయ సేకరణ చేయడం జరిగిందని అందువలన ఈ ప్రాంతం ఇంటిగ్రేడ్ స్కూల్ కు వనమైన ప్రాంతం కాదని తెలిపారు. అందువలన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఈ ఇంటిగ్రేడ్ స్కూలు ను కన్నాల ఏరియాలో లేదా ఎడ్యుకేషన్ హబ్‌గా పిలవబడే గురజాల ప్రాంతంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ నిరుపేద యువతకు ఆర్థిక చేయూత కొరకు రాజీవ్ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, దానికోసం నిరుద్యోగ నిరుపేద యువకులు అప్పు సబ్బు చేసుకొని అప్లికేషన్



చేయడం చేశారని, కానీ ఎన్నో ఆశలు పెట్టుకున్న యువత నిరాశ చెంది ఆర్థికంగా నష్టపోవడం జరిగిందని,వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోళ్ల రమేష్, రాష్ట్ర నాయకులు కృష్ణ పెల్లి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజకుమార్, జిల్లా అధికార ప్రతినిధి గోగర్ల శేఖర్, పట్టణ అధ్యక్షుడు ఆరేపల్లి రమేష్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగే సారయ్య, పట్టణ కార్యదర్శి నాదారి భీమయ్య, పట్టణ కార్యదర్శి వేముల మల్లేష్,పట్టణ ఉపాధ్యక్షుడు భోగె రాజయ్య, పట్టణ పట్టణ ఎల్తూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ముధోల్ తహసీల్ కార్యాలయం...!

### ..తహసీల్ -ట్రెజరీ కార్యాలయానికి నూతన భవన ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలి...నిజాం కాలపు నాటి నిర్మాణం...పై పెచ్చులు ఊడుతున్న వైనం...భయం.. భయంతో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది.

**ముధోల్ నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ నియోజవర్గ కేంద్రములోని తహసీల్ కార్యాలయంలోని మూడు గదులలోనే కొన్ని సంవత్సరాల నుండి ముధోల్ ఉపకోశాధి కార్యాలయం విధులు కొనసాగుతున్నాయి. మిగతా గదులలో తహశీల్దార్ కార్యాలయం కొనసాగుతున్నది. ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. పైకప్పు పెచ్చులు ఊడిపోతుండడంతో ఇనుప ఊచలు బయటకు తేలి భయపెడుతున్నాయి. గోడలు, స్తంభాలకు పగుళ్లు ఏర్పడి ఎక్కడికక్కడ ఊడుతున్నవి కళ్లేదురుగా కనబడుతున్నవి. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో పాటు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు సైతం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. కార్యాలయం భవన జీవిత కాలం ముగిసినా ఇంకా అందులోనే కొనసాగించడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. నిజాం కాలంలో సుమారు 1920 సంవత్సరంలో ఈ కార్యాలయ భవనం నిర్మించారని ముధోల్లోని వయో వృద్ధులు చెప్పుకొచ్చారు. ఈ భవనం నిర్మించి వంద ఏళ్లు కావస్తుందని ఇదే భవనంలో తహశీల్ కార్యాలయంతో పాటు ఉపకోశాధికారి కార్యాలయం కొనసాగుతున్నవి.




తహసీల్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. భవనం స్లాబ్ పెచ్చులు ఊడటమే కాకుండా, వానొస్తే ఉరుస్తోంది. దీంతో కార్యాలయ ఉద్యోగులు బిక్కు బిక్కుమంటూ విధులకు హాజరవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు కార్యాలయం మొత్తం తడచి ముద్దవుతుంది. సుమారు వంద ఏళ్ల పాత భవనం కావడంతో శిథిలావస్థకు చేరింది. ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. తహసీల్దార్ గది తో పాటు అన్ని గదులు దెబ్బతిన్నాయి. వర్షకాలంలో అన్ని గదుల పై కప్పు నుండి వర్షం నీరు జలిస్తుందని. ఏ సమయంలో ఎక్కడి నుండి పై కప్పు పెచ్చులు ఊడుతాయోనని భయపడుతున్నారు. మరమ్మత్తులు చేపట్టినప్పటికిని భవనం నిలువదని ఈ కార్యాలయం భవనం కాలం చెల్లిందని గ్రామస్తులు, అధికారులు సైతం పేర్కొంటున్నారు. ముధోల్-బాసర-తానూర్ మండలాల నుండి ఈ ట్రెజరీ కార్యాలయంకు అధికారులు, నాయకులు వస్తుంటారు. అంతే కాకుండా నియోజవర్గ కేంద్రం కావడంతో పని నిమిత్తం కార్యాలయంకు అను నిత్యం ప్రజలు వస్తుంటారు. విశాలమైన స్థలం ఉన్నది. కానీ ప్రభుత్వం ఎందుకు నూతన భవన నిర్మాణ కొరకు నిధులు మంజూరు చేయడం లేదన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. పేరుకే నియోజకవర్గ కేంద్రము అన్ని సమస్యలే అని ప్రధాన కార్యాలయం నూతన భవన నిర్మాణం కు నోచుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ తహసీల్ -ట్రెజరీ కార్యాలయంకు నూతన భవన ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సూర్య www.suryaa.com

ఆదివారం 23 నవంబర్ 2025

# దళారీలను నమ్మి రైతులు మోసపోవద్దు

**తిర్యాణి , నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

పత్తి రైతులు దళారులపై ఆధారపడకుండా, నేరుగా కాపాస్ కిసాన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థ సిసిఐకి పత్తి విక్రయించాలని వ్యవసాయ శాఖ ఏఈవో వినోద్ కుమార్ తెలుపారు. శనివారం ఒక ప్రకటనలో తెలుపారు. రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకుంటే



పారదర్శకంగా ధర లభిస్తుందని, దళారుల ఒత్తిడికి గురి కావొద్దని వ్యవసాయ శాఖ ఏఈవో వినోద్ కుమార్ తెలిపారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో ఏవైనా సమస్యలు, సందేహాలు లేదా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, నేరుగా మండల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. రైతుల ప్రయోజనం కోసం రూపొందించిన ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని, సరైన ధరకు పత్తి విక్రయించాలని కోరారు.

# నేడు సత్యసాయి శతజయంతి వేడుకలు

**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్**


జిల్లా కేంద్రంలోని సత్యసాయి సదన్ లో ఆదివారం రోజున భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు సత్యసాయి సమితి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 5:30 నుండి ప్రత్యేక పూజలు జరుపబడుతాయి. ఉదయం 5.30 లకి ఓంకారం, సాయి సుప్రభాతం, నగర సంకీర్తన, 7 గంటలకు పతాకావిష్కరణ,7.30 గంటలకు గణపతి హెూమం, 9 గంటలకు వేద పఠనం, 10 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, 12 గంటలకు సామూహిక భజన, సందేశం, మంగళహారతి అనంతరం అన్నప్రసాద కార్యక్రమం సాయంత్రం దీపాలంకరణ, 7 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారిన ఐ బొమ్మ రవి న్యూస్
## సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న వీడియోలు పోస్టులు
## ప్రజల నుండి రవికి భారీ మద్దతు

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

ఐ బొమ్మ ఇమ్మడి రవి న్యూస్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మరింది. ఎవరి నోటా విన్న ఇమ్మడి రవి పేరే వినిపిస్తుంది.సోషల్ మీడియాలో రవికి సంబంధించిన వీడియోలు, పోస్టులు తెగ హల్చల్ చేస్తున్నాయి. రవి అరెస్ట్ అయిన న్యూస్ ప్రపంచమంతా క్షణాల్లో వ్యాప్తి చెందింది. రోజురోజుకు ప్రజల నుండి రవికి భారీ మద్దతు లభిస్తుంది. స్కాములు చేసిన వారిని, రేపిస్టులను, హంతకులను, గంజాయి మాఫియాను, బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసిన యాక్టర్ల ను పక్కన పెట్టి కేవలం పేద ప్రజలకు ఉచితంగా సినిమాలు చూపించిన రవిని అరెస్టు చేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇమ్మడి రవి చేసినది తప్పు అయితే, సినిమా హీరోలు, నిర్మాతలు, డైరెక్టర్లు చేస్తున్నది ఏమిటని ప్రశ్నిస్తున్నారు. థియేటర్లలో పది రూపాయల సమోసా 100 రూపాయలు, పది రూపాయల పాప్కార్న్ 200 రూపాయలకు అమ్మడం ఏమిటని ధ్వజమెత్తుతున్నారు. ప్రజల రక్త మాంసాలను దోచుకుంటున్న సినిమా ఇండస్ట్రీ పెద్దలను పక్కనపెట్టి, సామాన్య ప్రజలకు ఉచితంగా సినిమాలు చూపించిన రవిని అరెస్టు చేయడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.ఇమ్మడి రవి కి ప్రజల నుండి లభిస్తున్న ఆదరణ చూస్తుంటే, అతడు పేద మధ్యతరగతి ప్రజలకు ఎంత లాభం చేశాడో అర్థమవుతుంది. కొంతమంది ఇమ్మడి రవి ని విడుదల చేసేదాకా సినిమా థియేటర్లలోనికి అడుగుపెట్టమని ప్రతిజ్ఞ చేస్తున్నారు. ప్రజలందరూ ఏకమై థియేటర్లలో సినిమాలు చూడడం మానివేస్తే సినిమా ఇండస్ట్రీ కుప్పకూలడం ఖాయం అనిపిస్తుంది. ఇప్పటికైనా అతని మీద పెట్టిన కేసులను విరమించుకొని, అతని జ్ఞానమును దేశ ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మి సపోర్ట్ ఎవరికి?




## కార్మిక వర్గంపై చీకటి పరిణామం.. ప్రమాదంలో కార్మిక హక్కులు
## లేబర్ కోడ్ ల అమలుపై సిఐటియు
## ఆధ్వర్యంలో బొగ్గు గనులపై నిరసనలు

**మందమర్రి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, ఉద్యోగులను బానిసలుగా మార్చేలా, కార్మికుల క్షేమానికి వ్యతిరేకంగా హక్కులను కాలరాసేలా బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను శనివారం నుండి అమలు పరచడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మందమర్రి ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నల్ల బ్యాడ్జీలు



ధరించి పలు గనులపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గనులలోని కార్మికులందరూ లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఏరియాలోని గనులపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ కొత్త లేబర్ కోడులు అమల్లోకి రావడంతో కార్మిక హక్కులు ప్రమాదంలో పడ్డాయని ఇవి కార్మిక వర్గంపై చీకటి పరిణామం అని అభివర్ణించారు. కార్మిక సంఘాలను, కార్మికుల హక్కులను పీడించే విధంగా,



ఉద్యోగులను నూతన బానిసలుగా మార్చేలా ఈ కొత్త కార్మిక కోడ్ లు ఉన్నాయని, కొత్త లేబర్ కోడ్ లు నేటి నుండి అమలులోకి రావడంతో కార్మిక హక్కులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. బీహార్ లో బిజెపి ప్రభుత్వం గెలవడంతోనే లేబర్ కోడుల అమలుకు పూనుకున్నదని, ఈ కోడ్ లు అమలు అయితే కార్మికులకు పలు హక్కులు లేకుండా పోతాయని, కార్మికులు సంఘాలు కార్మికులను చైతన్య పరుస్తున్న తరుణంలో కార్మిక సంఘాలు బలహీనపడితే బడ పెట్టుబడిదారులు, కార్పొరేట్లు మరింతగా లాభార్జనకు చేసుకునేలా చట్టాలను రూపొందించారని అన్నారు. మహిళలచే 24 గంటలు పనిచేయించుకోవచ్చని, సంస్థలు కార్మికులకు పిఎఫ్ 10శాతంకు తగ్గింపు లేదా పూర్తిగా చెల్లించకుండా ఉండవచ్చని, పరిశ్రమలలో 51 శాతం ఓట్లు వస్తేనే గుర్తింపు సంఘంగా ఉండాలని, 20 శాతం కన్నా తక్కువగా వచ్చిన కార్మిక సంఘాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, పరిశ్రమలను పరిశీలించే అధికారుల పర్యవేక్షణ లేకుండా అధికారాలు తగ్గించారని, సూపర్వైజర్లకు కార్మిక చట్టాలు వర్తించకుండా చేశారని వేజ్ బోర్డులు ఉండవన్నారు. చివరకు కార్మికులకు సమ్మెహక్కు లేకుండా చేస్తుంటే అన్ని కార్మిక సంఘాలు ఈ లేబర్ కోడలను వ్యతిరేకిస్తుంటే కేంద్ర అనుబంధ సంఘం స్వాగతించడం సరైనది కాదని, భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాల నిరసన కార్యక్రమాలలో పాల్గొని కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పాలని అన్నారు. కోట్లాది కార్మిక కుటుంబాల్ని చీకటిపాలు చేసి, శుక్రవారం లేబర్ కోడ్ ల అమలు రోజును భారత కార్మికవర్గ చరిత్రలో బ్లాక్ ఫ్రైడే గా అభివర్ణించారు. కేకే 5 గనిపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆదర్శ్ అలాగే కాసిపేట గనిపై దెబ్బటి తిరుపతి, నాగవెల్లి శ్రీధర్, కుక్కల శ్రీను, అమీర్ కాసిపేట2 గనిపై సురేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి
## సునారికారి రాజేష్ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21వ తేదీ నుండి అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ అన్నారు. బడా కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా, కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధంగా ఈ లేబర్ కోడ్స్ ఉన్నాయని ఆయన అన్నారు. అందరూ వీటికి వ్యతిరేకంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కోడ్స్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టినారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, మండల నాయకులు భుక్య పెద్ద రాములు, ఆడెపు గణేష్ తదితరులున్నారు.



### జాతీయస్థాయి బాక్సింగ్లో
# బంగారు పతకం సాధించిన కావేరి

**పెంచికల్ పేట్,సూర్య మేజర్ న్యూస్ :** మండలం గుండపెల్లికి గ్రామానికి చెందిన కావేరి ఒడిశాలో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్లో



బంగారు పతకం సాధించింది. ఈ విజయం సాధారణమైనది కాదని, ఇది మన ఊరి గౌరవం, జిల్లాకు పేరు అని, రాష్ట్రానికి గర్వకారణం అని మండల ప్రజలు, గిరిజన గ్రామాల ప్రజలు ఆమెను అభినందించారు. ఏదైనా సాధించాలనే తపన ఉంటే, సాధించలేనిది ఏదీ లేదని కావేరి అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**ఆసిఫాబాద్,నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని గుండి రోడ్డున కళ రెండు ట్రాన్స్ఫర్లు షిఫ్టింగ్ పనుల భాగంగా ఉదయం 9 .30 నిమిషాల నుండి సాయంత్రం 4 గంటల వరకు గుండి రోడ్, సాయి నగర్, వాసవి ఫంక్షన్ ఏరియా, రాజంపేట, టి ఆర్ నగర్, జంగం వాడ, పొట్టి శ్రీరాములు చౌక్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున ప్రజలు సహకరించాలని ఏఈ లక్ష్మీరాజ్యం శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**నేరడిగొండ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రెయిన్బో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఆస్పత్రిలో



డాక్టర్.సద్దాం వైద్య పరీక్షలు నిర్వహించారు. రెయిన్బో స్కూల్ ఉపాధ్యాయులు కే.ప్రకాష్ చలికాలంలో వచ్చే రోగాలను దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

### జిల్లా నూతన ఎస్పీగా
# నితిక పంత్ బాధ్యతల స్వీకరణ
## జిల్లాలో అక్రమ, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు బాలికల, మహిళల, శాంతి భద్రతల పరిరక్షణే పోలీసు శాఖ ప్రధాన ధ్యేయం జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్:**

కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీగా నితికా పంత్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, అనంతరం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు అందజేశారు. ఎస్పీ నితికా పంత్ గతంలో సంగారెడ్డి ఏఎస్పీగా, మేడ్చల్ డి.సి.పి గా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా, ఆదిలాబాద్ బెటాలియన్ కమాండెంట్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ...జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించడం పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. నిషేధిత మత్తు పదార్థాలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. బాలికల, మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని వ్యక్తిగత, మతపరమైన దూషణలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు దెబ్బతినేలా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ నితికా పంత్ వెల్లడించారు.



## ఛలో ఖమ్మం మహాసభ ను విజయవంతం చేయండి

**లక్షెట్టిపేట, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ ) 100 సంవత్సరాల భారీ బహిరంగ సభను మేధావులు, విద్యావంతులు,అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో




బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం మావోయిస్టు లతో చర్చలు జరుపకుండా బూటకపు ఎన్ కౌంటర్ లతో మరణాహోమాన్ని సృష్టిస్తుందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కాలం గడుపుతోందని విమర్శలు గుప్పించారు. దోపిడీ, పెట్టుబడి దారి విధానాలకు సీపీఐ వ్యతిరేకమని వివరించారు. అనంతరం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన పలువురికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశం లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి వనం సత్యం, సీపీఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం,నాయకులు అవునూరి వెంకటేష్, స్వామి, వాణీ, బన్నీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ అమలుకు జారీ చేసిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలి

### దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి

**లక్షెట్టిపేట, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ నోటిఫికేషన్ ప్రతులను సిఐటీయూ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం




కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లాభాలు తెచ్చే విధంగా లేబర్ కోడ్స్ నిన్నటి రోజున అమలుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇది అత్యంత దుర్మార్గం. కార్మికుల మెడలకు ఉరితాళ్లుగా ఈ లేబర్ కోడ్స్ ఉన్నాయి.పని గంటలు పెంచుతు ,ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత ఇతర కార్మికులకు చట్టబద్ధత సౌకర్యాలల్లో మార్పులు చేసింది. ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేర్లతో యజమానులకు అనుకూలంగా కార్మికులతో పని చేయించుకుని మళ్ళీ కార్మికులను తొలగించడానికి ఈ కోడ్ అమలు చేయడం చాలా దారుణం. పర్మినెంట్ ఉద్యోగాలను తొలగిస్తూ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పద్ధతిన కార్మికులతో శ్రమ దోపిడీ చేస్తుంది. సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా,కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ఈ లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం అవ్వాలని సిఐటియు కార్మిక వర్గానికి పిలుపునిస్తుంది.లికనికరపు అశోక్ మాజీ సీఐటీయూ నాయకులులి మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి,రైతంగానికి పేద ప్రజలకు నష్టం చేకూర్చుడానికి ఈ లేబర్ కోడ్స్ తెచ్చింది. ఇవి అమలు జరిగితే కార్మికులు వారి హక్కులు కోల్పోతారు. కావున కార్మిక వర్గం, వ్యవసాయ కార్మికులు, కూలీలు, రైతాంగం ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య హామలి సంఘం అధ్యక్షులు, రమేష్, రాజన్న, మల్లయ్య, సత్తన్న శ్రీను, సతయ్య, రవి తదితరులు పాల్గొన్నారు. శైలేంద్ర శివయ్య ముదిరాజ్ నిర్మల్ జిల్లా నాయకులు పాతర్ల హరీష్ ముదిరాజ్, సారంగాపూర్ మండల నాయకులు, దోడ నరసయ్య ముదిరాజ్, దినేష్ ముదిరాజ్, సైదు నారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీరాంపూర్ కాలనీలో మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు

### శ్రీరాంపూర్ సన్నిదానం అయ్యప్ప భక్తుల మాలాధారణ -డిసెంబర్ 8న అయ్యప్ప స్వాముల మహా సంగమం పడిపూజా

**శ్రీరాంపూర్, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానం అయ్యప్ప భక్తులు శనివారం అయ్యప్ప స్వామి మాలాధారణ చేశారు. శ్రీరాంపూర్ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభఅధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బాస్కర్ల రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ సాదు వీరభద్రస్వామి, ఉపాధ్యక్షుడు చకిలం శ్రావణ్ చింటుల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు గోదావరి పున్యస్నాణం ఆచరించి అయ్యప్ప దేవాలయంలో గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమా చార్యలుచే అయ్యప్ప స్వామి మాల ధరించారు. అయ్యప్ప భక్తులకు దీక్షా నియమాలు ఉపదేశించి నిష్టగా 41 రోజులు అయ్యప్ప స్వామి పూజలు చేసి శభరిమలకు ఇరుముడి దాల్చి వెల్లాలని గురుస్వామి కోరారు. అయ్యప్ప స్వామి దీక్షలో భక్తులకు ఏకాగ్రత, క్రమ శిక్షణ పెరుగుతుందన్నారు. డిసెంబర్ 8న సోమవారం శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీ స్టేడియంలో కేరళకు చెందిన సంజీవ నంబూద్రి గురుస్వామిచే అయ్యప్ప స్వాముల మహా సంగమం, సామూహిక మహా పడిపూజా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అయ్యప్ప స్వాములచే అగ్నిగుండాల ప్రవేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కోశాధికారి సీహెచ్ సదానందం, వేణు, సహాయ కార్యదర్శి కొండాల్రెడ్డి, శ్రావణ్, బన్నీ, సభ్యులు మెడవేణ చందర్, ఎస్ సతీష్, మల్లెత్తుల శ్రీనివాస్, జక్కెన రమేష్, మోహన్, రామలింగం, రమేష్, శివ, దాసరి నవీన్, మల్యాల రవిందర్, చకిలం సాయి, కళ్యాణ తదితరులు పాల్గొన్నారు.



## కార్మల్ లో విద్యా వైజ్ఞానిక సదస్సు

**మంచిర్యాల టౌన్, నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణం లో ని కార్మల్ స్కూల్ లో శనివారం విద్యా వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్య అతిధులు గా సిస్టర్స్ ట్రెసా,



కరుణ హాజరైరు. ఈ సందర్భంగా సిస్టర్స్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తి ని వెలికితిసేందుకు విద్య తో పాటు విజ్ఞనాన్ని పెంపోంది చుకోవాలని అన్నారు. విద్యార్థులు బాల్యం నుండే వైజ్ఞానిక శాస్త్రం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ స్వరూప, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ,అకౌంటెంట్ సిస్టర్ సోఫి, సిబ్బంది పాలుగోన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను వెంటనే విరమించుకోవాలి

### ముంజం శ్రీనివాస్

**కాగజ్‌నగర్ టౌన్ ,వంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించాలి.: ముంజం. శ్రీనివాస్ సిఐటియు జిల్లా కార్యదర్శి కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలును నిలిపివేయాలని శనివారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రతా, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ (2020) నవంబర్ 21, 2025 నుండి అమలు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు తెలంగాణ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, గరిష్ట లాభాల కోసం చేసిన నష్టదాయక నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. కార్మిక నిబంధనలను, సంక్షేమాన్ని తుంగలో తొక్కి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్లు బిజెపి ప్రభుత్వం తెచ్చింది. ఆత్మనిర్భర్ పేరుతో బిజెపి ప్రభుత్వం బరితెగించి ఈ చర్యను తీసుకున్నది. 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా 2020సం౹౹ నుండి 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మె వరకు 5 సం?ల పాటు సమ్మెలు, ఉద్యమాల్లో కోట్లాది కార్మికుల నిరసనలను పరిగణలోకి తీసుకోలేదు. నవంబర్ 13న ఢిల్లీలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాలు లేబర్ కోడ్స్ అమలును నిలిపివేయాలని డిమాండ్ చేసినా ఖాతరు చేయలేదు. ఈ స్థితిలో ఈ ఈరోజు (తేది: 21-11-2025) లేబర్ కోడ్ల అమలుకు రూల్స్ నిర్ణయించడం యాజమాన్యాల దోపిడీకి అంతే లేకుండా పోతుంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని యావత్ కార్మికులు సమరశీల ఐక్య పోరాటాలకు సిద్ధం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు %జు%. శంకర్ సిఐటియు నాయకులు సంజీవ్.రమేష్. మల్లేష్. తిరుపతి. సువర్ణ. సరిత. కుమారి.తదితరులు పాల్గొన్నారు.



## ఏరియాను సందర్శించిన డైరెక్టరం

**మందమర్రి, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి డైరెక్టర్ ఎం తిరుమలరావు శనివారం మందమర్రి ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ వారికి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏరియాలోని కేకే ఓ.సి పి.ఓ.బి ప్లాంట్



ను, పిఓబి స్టోరేజ్ యార్డ్ ను సందర్శించి అక్కడి పని విధానాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోడల్ స్కూల్ వద్ద గల 28 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. పవర్ ప్లాంట్ కు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పని విధానాన్ని మెరుగుపరుచుకోవడం గురించి తగు సూచనలు సలహాలను సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జి లలితేంద్రప్రసాద్, కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఏరియా ఇంజనీర్ ఈ& ఎం బాలాజీ భగవతి జా, ఎస్ టి పి పి ఏజిఎం ఎస్ శ్రీనివాస్, కేకే ఓసి మేనేజర్ రామరాజు, డివై ఎస్ ఈ ఎం నరేష్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆటల పోటీకి ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థి

**మంచిర్యాల టౌన్, నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా లో జరుగుతున్న జోనల్ ఎస్ జి ఎఫ్ మీట్ లో మంచిర్యాల బైపాస్ రోడ్ లో గల ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీ కి ఎంపికైనట్టు స్కూల్ సిబ్బంది వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు క్రీడాలలో కూడా రాణించాలని అన్నారు. పాఠశాల స్థాయి లో విద్యార్థులు తమకు నచ్చిన ఆటలను ఎంపిక చేసుకొని, ఆడుతుంటే వారు





ఉన్నత స్థాయి చేరుతారన్నారు. టేబుల్ టెన్నిస్ లో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన కె సుప్రతిక్, 9వ తరగతి చుదువుతూ, అటు విద్య లో, ఆటల పోటీ లోను రాణించడం మంచి విషయం అన్నారు. సుప్రతిక్ ను పాఠశాల సిబ్బంది అభినందించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**లక్షెట్టిపేట, నవంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని కేజీబీవీ లో ఖాళీగా ఉన్నటువంటి అసిస్టెంట్ కుక్ పోస్ట్ కు అర్హులైన మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శైలజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థి మండలానికి చెందిన వారై ఉండి, ఏడవ తరగతి పాసై ఉండాలన్నారు. మార్కులు మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని ఆసక్తి గలవారు ఈ నెల 26లోపు మండల విద్యా వనరుల కేంద్రంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.



**Name of the Post:** Assistant Cook, Sweeper and Scavenger of KGBVs
**Eligibility:**

- Only female candidates are eligible for KGBVs
- 7th class candidates are eligible for the post
- Female candidates should be in between 18 to 45 years as on 22.07.2025
- Age : Proof of age as recorded in 7th certificate or equivalent
- The candidate should be a resident of the Mandal where the selection is sought.
- Based on the 7th class marks a provisional selection list to be prepared.
- Merit list of candidates shall be prepared and it should be displayed at Tahsildar office, MEO Office, MPDO Office and concerned KGBVs as per the marks obtained in 7th class.
- Selection process shall be made only on the basis of merit of marks
- The mode of employment shall be on contract basis for a period of 11 months or last day of the academic year, whichever is earlier, from the date of appointment.
- Performance review will be conducted at the end of the contract period and based on the contract shall be renewed.